# THEMES OF
# NEW EDUCATION POLICY

## నూతన విద్యావిధాన విషయాలు

## TELUGU TRANSLATION

**అనుబంధం – II**

# నూతన విద్యావిధాన విషయాలు

## పాఠశాల విద్య

### I. ప్రాథమిక విద్యలో అభ్యసనఫలితాల గురించి హామీ ఇవ్వడం

#### కార్యక్షేత్రంలో ప్రతిస్పందన కోసం ప్రశ్న

విద్య ఒక ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో సవరణ చేయబడింది. ఈ విషయాన్ని అనుసరించి ప్రాథమిక పాఠశాల సమయం (1వ తరగతి నుండి 8వ తరగతి దాకా) ఒక తప్పనిసరి సమయంగా గుర్తించబడింది.

1. ప్రాథమిక విద్యకు ఉన్న లక్ష్యం ఏమిటంటే – పిల్లలకు పఠనాన్నీ, లేఖనాన్నీ, గణితాన్నీ పరిచయం చేయడం. ప్రాథమిక పాఠశాల ముగింపుకు వచ్చే సమయానికి సామాన్య విషయాలైన విజ్ఞాన, సాంఘిక శాస్త్రాల పరిచయంతో – శిఖరస్థాయికి తీసుకుని వెళ్లడం. దీనికి ఎనిమిదేళ్ల సమయం పడుతుంది. పిల్లల జ్ఞానం (cognitive) ఎదగడానికి, హేతుబద్ధత, మేధస్సు, సామాజిక కౌశలాలు, అలాగే కార్యక్షేత్రంలోకి ప్రవేశించడానికి అవసరమైన కౌశలాలు, దృక్పథాలు రూపొందడానికి ఎనిమిదేళ్ల ఈ కాలం సుదీర్ఘమైన వ్యవధి తీసుకుంటుంది.

   మీ అభిప్రాయం ప్రకారం – ఈ లక్ష్యాన్ని మనం ఎంతవరకు సాధించగలిగాం?
2. మన పిల్లలను మాధ్యమిక విద్యకు తయారు చేయడంలో ప్రస్తుతం ప్రాథమిక విద్య మన లక్ష్యాన్ని ఎంతవరకూ నెరవేరుస్తూంది?
3. పరిసరాలకు సంబంధించి భౌతిక (స్థలం, భవనాలు, ఫర్నిచర్, మరుగుదొడ్లు మొ//వి) మానసిక పార్శ్వాలు (సమానత్వం, సాంఘిక న్యాయం అనే విలువలు, భిన్నత్వం పట్ల గౌరవం, పిల్లల గౌరవం, హక్కులు) అనేవి ముఖ్యమైనవీ, పరస్పర సంబంధమున్నవీ. ఈ పరిసరాలు పిల్లల అభ్యసనాన్ని చెప్పుకోదగినంతగా ప్రభావితం చేస్తాయి.

   మన పాఠశాలల్లో అభ్యసన స్థాయిని మెరుగుపరచడానికి ఇంకా ఏమి చేస్తే బాగుంటుందని మీరు భావిస్తున్నారు?
4. (RTE) విద్యాహక్కు ప్రకారం పాఠశాలలో చేరిన ఏ విద్యార్థినీ కూడా ఏ తరగతిలోనూ నిలిపివేయరాదు.

   ఈ విధానం పిల్లల విద్యను ఎలా ప్రభావితం చేసింది?

5. పిల్లలు మరింత బాగా నేర్చుకోవడానికి ఏ రకమైన బోధనా విధానాన్ని ఉపాధ్యాయులు అనుసరించాలని మీరు భావిస్తున్నారు?
6. మధ్యాహ్న భోజన పథకం పిల్లల నమోదునూ, పిల్లలు పాఠశాలలో ఉండడాన్నీ, ఆరోగ్య స్థాయినీ మెరుగుపరిచింది.

   ఈ పథకాన్ని మెరుగు పరచడానికి ఇంకా ఏ చర్యలు తీసుకోవచ్చు?

7. పాఠశాలలో అభ్యసన శ్రేష్ఠతను మెరుగుపరచడానికి సమాజం పాల్గొనడం అనేది చాలా ముఖ్యమైన అంశం. RTE చట్టం ప్రకారం, అన్ని పాఠశాలలూ – పాఠశాల అభివృద్ధి సమితి (SMC) ఏర్పాటు చేయాలి. ఇందులో స్థానిక సంస్థలు, తలిదండ్రులు, సంరక్షకులు కూడా భాగంగా ఉండాలి. ఏర్పాటైన SMC పాఠశాల పనిని పర్యవేక్షించడం; పాఠశాల అభివృద్ధి ప్రణాళికను తయారుచేసి, సిఫారసు చేయడం, నిధుల వ్యయాన్ని పర్యవేక్షించడం మొదలైనవి చేయాలి.

   పిల్లల అభ్యసనాన్ని మెరుగుపరచడానికి సమూహం మరింత బలంగా పాల్గొనేలా – ఏమి చేయగలం?
8. ప్రతి ఒకరి జీవితంలోనూ ప్రారంభ శిశుదశ అత్యంత ప్రభావాత్మక దశ. ఈ వయసులో ఎదుగుదల అత్యంత వేగంగా జరుగుతుంది. ఈ దశలో శిశువుకు ఎన్ని అనుభవాలను అందిస్తే అంత ఉత్తమ ఫలితాలుంటాయి. ఆరంభ శిశుదశలో తన చుట్టూ ఉన్న అద్భుత పరిసరాలనుంచి పిల్లలు ఎంతో గ్రహిస్తారు. ఈ విషయంలో మరి ఏ దశలోనూ కూడా పిల్లలు ఈ దశలో పొందినంత లాభం పొందలేరు.

   శిశుసంరక్షణ-శిశువిద్య (ECCE) అనేది ప్రాథమిక విద్యాలక్ష్యాలను నెరవేర్చడంలో ఒక విలువైన మూలధనం ఇది పిల్లలను పాఠశాలలకు సంసిద్ధులుగా చేస్తుంది. అంటే ప్రాథమిక స్థాయిలో తర్వాతి రోజుల్లో అవసరమైన పఠన, లేఖన, గణన అభ్యాసాలకు సంబంధించిన ముఖ్య అంశాలను, భాషనూ, ప్రేరేపక కౌశలాలనూ ఇది కలిగిస్తుంది. శిశుసంరక్షణ-శిశువిద్యా కార్యక్రమంలో చేరిన పిల్లలు సంప్రదాయిక పాఠశాల పద్ధతికి సంసిద్ధులవుతారు. ముందుగానే తయారుగా ఉన్నందువల్ల ప్రాథమిక పాఠశాలకు అలవాటు పడతారు. ప్రాథమిక తరగతులలో బాగా గ్రహిస్తారు.

   ప్రభుత్వంతో, ప్రభుత్వేతరాలతో (స్వచ్ఛందరంగం), ప్రైవేట్ ఏజన్సీలతో వివిధరకాల సేవలనందిస్తూ శిశుసంరక్షణ-శిశువిద్యా (ECCE) ఒక వైవిధ్య దృశ్యాన్ని ఆవిష్కరిస్తుంది. అయితే, ఈ కార్యక్రమాల ఆవరణ అత్యంత తక్కువ పరిధిలో ఉంది. అందించే సేవలలోని నాణ్యత మారుతూ ఉంటుంది.
   (ఒక సూచికగా ఉపయోగపడవచ్చునేమో)

   పిల్లలందరికి శ్రేష్ఠమైన ప్రాథమిక విద్యను ఎలా అందించగలం?

**II. మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విద్య అందేలాగా విస్తరించడం.**

**స్పందించడానికి ప్రశ్నలు**

1. మాధ్యమిక స్థాయిదాకా మనకు నిర్బంధవిద్య ఉంది. ప్రస్తుతం మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విద్యలకు అవసరం (డిమాండ్) పెరుగుతూంది.

   మాధ్యమిక ఉన్నత మాధ్యమిక స్థాయిలదాకా నిర్బంధం చేయాలా? ఎందుకు?

2. మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విద్యలో ప్రవేశించే సౌలభ్యాన్ని 15-18 సం//ల మధ్యవయసులో ఉన్న పిల్లలు అందరికీ కలిగించడానికి ఏ పద్ధతులను మనం అనుసరించాం? (ముఖాముఖి, సార్వజనిక దూర అభ్యసనం, సమాచార సాంకేతికతా విధానాలు)

3. (i) ప్రవేశ సౌలభ్యాన్ని కల్పించడంలో (ii) సమానత్వంలో (iii) మౌలిక సదుపాయాలలో (iv) బోధనం అభ్యసన ప్రక్రియలలో ప్రస్తుత మాధ్యమిక, ఉన్నత మాధ్యమిక విద్యావిధానాలను మరింత మెరుగుపరచడానికి సలహా, సూచనల నందివ్వండి.

4. ఇప్పటిదాకా మన పిల్లలకు పదవతరగతిదాకా సాధారణ విద్యను కల్పిస్తున్నాం. మాధ్యమిక స్థాయి నుంచి ప్రత్యేక అధ్యయనాలను లేదా విషయాలను విద్యార్థి తన ఇష్టాన్ని అనుసరించి ఎంచుకోవడం గురించి ఆలోచించగలమా?

5. మాధ్యమిక విద్యను అందరికీ అందించాలనే ఆశయాన్ని నెరవేర్చడానికి రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (RMSA) ఆరంభించబడింది. ఇప్పటికీ 14-16 సం//ల మధ్య ఉన్న పిల్లలు దాదాపు 2 కోట్ల మంది పాఠశాలలకు వెలుపలే ఉన్నారు.

   100% నమోదు కావడానికే X/XII తరగతుల దాకా నిలిపి ఉంచడానికీ ఏ చర్యలను తీసుకోవలసిన అవసరం ఉంది?

6. మాధ్యమిక స్థాయిలో కౌమార విద్య, ఆరోగ్యం, శరీర దైహికవిద్య, గైడెన్స్ కౌన్సెలింగ్‌లను ఎలా బలోపేతం చేయగలమో సూచనలను ఇవ్వండి.

7. రాష్ట్రాల మొత్తం మీద పాఠశాల విద్యలో పాఠ్య ప్రణాళికలో ఏకరూపత ఉండవలసిన అవసరం ఉందా?

8. పాఠశాల విద్యకూ, ఉన్నత విద్యకూ మధ్య ప్రస్తుతం లంకె కనిపిస్తూందా? లేకపోతే, ఈ లంకెను కలిగించడానికి, బలోపేతం చేయడానికి మనం ఏమి సూచించగలం?

9. సెమిస్టరు విధానంలో పాఠ్యాంశాలు భాగాలుగా విడిపోతాయి.

   మాధ్యమిక దశలో సెమిస్టరు విధానం ఎంతవరకు సముచితంగా ఉంటుంది?

10. మాధ్యమిక పాఠశాలల్లో RMSA క్రింద పాఠశాల అభివృద్ధి సమితి (School Management Committee) ఏర్పాటు చేయబడింది.

    వీటి నిర్వహణ ఎలా ఉంది?

11. ఉన్నత మాధ్యమిక స్థాయిలో సామాజిక శాస్త్ర విషయాలకు డిమాండు తగ్గిపోవడానికి కారణాలేమిటి? ఈ స్థాయిలో చాలా పాఠశాలలు మానవీయ శాస్త్రాలను అందించకపోవడానికి కారణాలేమిటి?

12. ప్రాథమిక స్థాయిలో నిర్బంధం లేని విధానం, నిరంతర సమగ్ర మూల్యాంకనం అనేవి మాధ్యమిక స్థాయిలోని విద్యార్థుల అభ్యసనంలో శ్రేష్ఠతను ఎలా ప్రభావితం చేశాయి?

## III. వృత్తి విద్యను బలోపేతం చేయడం

వృత్తివిద్యను బలోపేతం చేయడం పై ప్రతిస్పందన కోసం ప్రశ్నలు

1. ఏ స్థాయి నుండి వృత్తి విద్యలను పరిచయం చేయాలి?

2. మనదేశంలో వృత్తివిద్యకు సంబంధించి వివిధ నమూనాలు ఉన్నాయి. ఉదాహరణకు, వృత్తివిద్యావిషయాలను సీనియర్ మాధ్యమిక స్థాయిలో అందివ్వడం, పాలిటెక్నిక్, ITI మొదలైనవి.

   ఏ నమూనా ప్రయోజనకరంగా, సముచితంగా ఉంటుంది? మాధ్యమిక, సీనియర్ మాధ్యమిక పాఠశాలల్లో వృత్తి విద్యను అందించడం గురించి సూచనలేవి?

3. సమస్యను పరిష్కరించడం, విశ్లేషణాత్మకంగా ఆలోచించడం (critical thinking), నిర్ణయాలు తీసుకోవడం వంటి సాధారణ కౌశలాలు పూర్వ పాఠశాల స్థాయి నుంచి పెంపొందాలి. వృత్తివిద్యలో కాకుండా వేరే విషయాలలో వీటిని సమైక్య పరచడం ఎలా?

4. బహుళ – ప్రవేశ, బహుళ నిర్గమన ఐచ్ఛికాంశాలుగా మాడ్యులర్ వృత్తి విద్యా కోర్సును పరిచయం చేయడానికి వీలుగా విధానాన్ని ఎలా సులభతరం చేయగలం?

5. వృత్తివిద్యలలో క్రెడిట్ సంపాదనకు, ట్రాన్స్‌ఫర్ కు పాఠశాల ప్రారంభ స్థాయినుండి మనం ఏ సౌకర్యాలను కల్పించగలిగాం?

6. వివిధ వృత్తివిద్యలలో సామర్థ్యాలను ఎలా మూల్యాంకనం చేయాలి? కొన్ని మూల్యాంకన సామర్థ్యాలు ఉపాధ్యాయ ఆధారితాలు, పరిశ్రమ ఆధారితాలు, సంయుక్తమైనవీ; స్థానికమైనవి, రాష్ట్రస్థాయిలోనివి, కేంద్రస్థాయిలోనివి, అంతర్జాతీయ ప్రమాణాలున్నవి – ఈ విధంగా రకరకాలుగా ఉన్నాయి.

   ఈ విషయంలో ధ్రువీకరణ చేయడమెలాగ?

7. వృత్తి విద్యను కల్పించాల్సిన వారు ఎవరు? ఉదా॥పాఠశాలలు, పరిశ్రమలు, అధికారిక గుర్తింపు పొందిన కేంద్రాలు లేక మరేవైనా? ఇందులో పరిశ్రమ పాలు ఎంత?
8. అందరికీ వృత్తి విద్య/కౌశలాభివృద్ధి అందించాలనే లక్ష్యాలతో ఈ విధానం ఉండాలా? అయితే, దానికి విద్యాసంబంధితాంశాలలో; సమ్మిళిత లేక స్పష్టమైన (inclusion or distinct) (ప్రత్యేక అవసరాలు ఉన్న వర్గాలకు వ్యూహాలు) ఆడపిల్లలకు ST/SC/అల్ప సంఖ్యాక వర్గాలవారికి వృత్తివిద్య – గురించిన వ్యూహాలేవి కావచ్చు?
9. వివిధ వృత్తి విద్యా కోర్సులకు వృత్తివిద్యా ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉందా? వృత్తి విద్యా ఉపాధ్యాయులను దేశం ఏ విధంగా తయారు చేయగలదు? మన ఉపాధ్యాయ విద్యా కోర్సులలో వృత్తి విద్యా ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం ఒక భాగంగా ఉండవచ్చా? అయితే, ఏ విధంగా?
10. జాతీయ కౌశల అర్హతా రూపురేఖలను ఉన్నత మాధ్యమిక స్థాయికి వృత్తి విద్యా పథకంతో అమలు పరచడం జరిగింది.

    ఈ రెంటినీ శక్తివంతంగా అమలుపరచడానికి మనం ఏమి సూచించగలం?
11. వృత్తి విద్య గురించి దేశానికి జాతీయ దత్తాంశ వ్యవస్థ (National System of Data) అవసరమా? అయితే, ఈ సమాచార విధానాన్ని ఏర్పాటు చేయడానికి మీ సూచనలేవి?

**IV. పాఠశాల పరీక్షా విధానాల సంస్కరణ:**

1. నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని (CCE) ప్రాథమిక స్థాయిదాకా విద్యాహక్కు చట్టం 2009 (RTE 2009) సిఫారసు చేసింది.

   రాష్ట్రాలలో/కేంద్రపాలిత ప్రాంతాలలో CCE ని ఎంతవరకు అమలుపరిచారు? దాని అమలును బలోపేతం చేయడానికి ఏ చర్యలను మనం సూచించగలం?
2. బోధన – అభ్యసన ప్రక్రియను మెరుగుపరచుకోవడానికి ఉపాధ్యాయులకు CCEలోని అభిప్రాయ నివేదిక (ఫీడ్ బ్యాక్) ఏ విధంగా సహాయపడుతుంది?
3. CCE ని అర్థం చేసుకోవడానికి వృత్తిపూర్వ, వృత్త్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలు ఎంతవరకు అవకాశాన్ని కల్పించాలి?
4. పాఠశాల విద్యలో సర్వతోముఖ అభ్యసన మూల్యాంకనానికి CCE కాకుండా వేరే ఆచరణలను వేటిని మీరు సూచిస్తారు?

5. చాలా కాలంగా పరీక్షా సంస్కరణలు ఎన్నో అమలు అయ్యాయి. (ఉదా// ప్రశ్నలు అడిగే పద్ధతిలో మార్పు, పరీక్షా కాల వ్యవధిలో వెసులుబాటు, ఓపెన్ బుక్ ఎగ్జామ్ మొ//వి). విద్యా వ్యవస్థను మెరుగుపరచడానికి పరీక్షా సంస్కరణలను కొత్తవాటిని వేటిని మీరు సూచిస్తారు?

6. RTE ప్రకారం 8వ తరగతి దాకా బాహిర (External) / పబ్లిక్ పరీక్షలు లేవు. ఇది 10వ తరగతి దాకా కొనసాగించాలని మీరు అనుకుంటున్నారా? అయితే, ఎందుకు?

7. విద్యాప్రణాళికా వికాసం గురించి, పరీక్షల గురించి ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలలో ప్రస్తుతం విభిన్న సంస్థలు పని చేస్తున్నాయి. విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి వారి మధ్య సమన్వయాన్ని ఎలా సాధించగలం?

**V. శ్రేష్ట ఉపాధ్యాయులనాశించి ఉపాధ్యాయ విద్యను పునః శక్తివంతం చేయడం.**

1. పాఠశాలవిద్యకు ఉన్న అవసరాలను డిమాండ్‌లను గుర్తించి, ఉపాధ్యాయులను తయారు చేయాల్సిన అవసరం ఉందని విధాన (పాలసీ) పత్రాలు, పరిశోధకులు చెప్పడం జరిగింది.
   ఈ అంశాన్ని గురించి ఎంతవరకు చర్చించగలం? ఈ లక్ష్యాన్ని సాధించడానికి మీ సూచనలను ఇవ్వండి.
2. ఉపాధ్యాయులకు ఏ గుణాలు ఉండాలి?
3. మంచి ఉపాధ్యాయులను తయారు చేయడానికి ఉన్న అడ్డంకు లేవి?
4. మన దేశంలో సాధారణంగా యువజనం ఉపాధ్యాయ వృత్తి కంటె ఇతర వృత్తులకు ప్రాధాన్యమిస్తారు.
   ప్రతిభావంతులైన వారిని ఉపాధ్యాయ వృత్తివైపు ఆకర్షించడానికి మీ సూచనలను ఇవ్వండి.
5. వృత్త్యంతర శిక్షణా కార్యాలలో (నియోగ కార్యక్రమాలతో సహా) అధికభాగం ఉపాధ్యాయుల విధులకు తగిన అవసరాల మీద ఆధారపడినవని భావిస్తున్నారా? అయితే, కొన్ని ఉదాహరణలివ్వండి. కాకపోతే, ఈ కార్యక్రమాలను బలోపేతం చేయడం ఎలా?
6. వృత్త్యంతర శిక్షణా కార్యక్రమాలలో చాలావరకు క్యాస్కేడ్ నమూనాను ఉపయోగించి (కీలక సంపన్మూల వ్యక్తులు-ప్రధాన శిక్షకులు, ప్రధాన శిక్షకులు-ఉపాధ్యాయులు) ఎదురుబదురుగానే నిర్వహించబడతాయి.

ఉపాధ్యాయులలో వృత్తిగతమైన అభివృద్ధికి నిరంతర ప్రాతిపదికపై ఇంకా వేరే ఏ నమూనాలను స్వీకరించవచ్చు?

7. ఉపాధ్యాయుల గైరుహాజరు సమస్యను ఎలా చర్చించాలి?
8. ఉపాధ్యాయ విద్యా సంస్థలు సవ్యంగా పనిచేయడానికి భద్రతను ఇచ్చే యంత్రాంగం గురించి మనకు తెలుసు. అయినప్పటికీ, ఉపాధ్యాయులను తయారు చేయడంలో శ్రేష్ఠత ఆశించిన స్థాయిలో లేదు.

   ఉపాధ్యాయ విద్యాసంస్థల శ్రేష్ఠతను, ముఖ్యంగా ప్రైవేటు సంస్థలలో – ఎలా మెరుగుపరచగలం?
9. ఉపాధ్యాయులు మరింత జవాబుదారీతనంతో ఉండేలా ప్రేరణ కలిగించడానికి ఏ చర్యలను తీసుకోగలం?
10. ఉపాధ్యాయ విద్యా సంస్థలు కేవలం పాఠశాలలతో, ఉపాధ్యాయ విద్యా సంస్థలతో సంబంధిత ఇతర సంస్థలతో ఒంటరిగా పనిచేస్తూండడాన్ని మనం గమనిస్తుంటాం.

    శ్రేష్టమైన ఉపాధ్యాయ విద్యను అందించడానికి ఈ సంస్థల మధ్య ఎలా లంకె కుదర్చగలం?
11. ఉపాధ్యాయులలో శ్రేష్ఠత అనేది చాలావరకు ఉపాధ్యాయ శిక్షకుల శ్రేష్ఠత మీద ఆధారపడి ఉంటుంది.

    ఉపాధ్యాయ శిక్షకుల శ్రేష్ఠతను బలోపేతం చేయడానికి మీ సూచనలను ఇవ్వండి.

**VI. స్త్రీలపై, SC, STలపై అల్పసంఖ్యాక వర్గాల వారిపై ప్రత్యేక శ్రద్ధవహిస్తూ వయోజన విద్య ద్వారా జాతీయ సార్వజనిక పాఠశాల వ్యవస్థల ద్వారా గ్రామీణ విద్యను వేగవంతం చేయడం.**

ఈ అంశం NCERT పరిధిలోకి రాదు. ఇది జాతీయ సార్వజనిక పాఠశాలకు సంబంధించినది.

**VII. సమాచార సాంకేతికతా వ్యవస్థలను పాఠశాలలోనూ, వయోజన విద్యలోనూ ప్రోత్సహించడం.**

పాఠశాలలో సమాచార సాంకేతికత (ICT) ని ప్రోత్సహించడం.

**కార్యక్షేత్రంలో ప్రతిస్పందనలకై ప్రశ్నలు:**

**సాధారణ ప్రశ్న :**

1. సమాచార సాంకేతికత (ICT) ను ఉపయోగించడం ద్వారా పాఠశాలవిద్యలో మౌలిక సదుపాయాలను కలిగించడానికి, మరింత అందుబాటులోకి తేవడానికి, నిలుపుకోవడానికి, శ్రేష్టతను నిష్పక్షపాతాన్నీ పెంచడానికి మనకు తగిన విధానాలు, అమలుపరిచే యంత్రాంగమూ ఉందా?

**నిర్దిష్ట ప్రశ్నలు:**

1. సమాచార సాంకేతికతా విధాన లక్ష్యమేమిటి? అలాగే పాఠశాల విద్యాప్రణాళికలలో సమాచార సాంకేతికతను చేర్చడానికి ఉన్న లక్ష్యమేమిటి?
2. ICT ద్వారా విద్యనందుకునే సౌలభ్యాన్ని కల్పించే విషయంలో సామాజిక – ఆర్థిక అంశాలనూ, భౌగోళిక రాజకీయాంశాలనూ ICT విద్యాలక్ష్యం పరిగణలోకి తీసుకుంటూ ఉందా?
3. ICT మౌలిక సదుపాయాలస్థాయి, MIS ను రూపొందించడం, నిర్వహించడం, విద్యాప్రణాళిక అభివృద్ధికి దారితీయడం, విద్యారూపకల్పనలో విభిన్నతలు, ఉపాధ్యాయుల్లో, అభ్యాసకులలో, విద్యా కార్యకర్తలలో ICT దక్షతవంటి అంశాలను ICT పథకం పరిగణలోకి తీసుకుంటుందా?
4. విద్యార్థులకు, ఉపాద్యాయులకూ ICT విద్యాప్రణాళికా ప్రమాణాలు అంటూ ఏవైనా ఉన్నాయా?
5. సార్వజనిక విద్యావనరులను (Open Educational Resources) సార్వజనిక విద్యాసామగ్రి (Open Courseware), అభ్యసన నిర్వహణా వ్యవస్థ (Learning Management System) అభ్యసన, విషయ నిర్వహణా వ్యవస్థ. (Learning and Content Management System) అంతర్జాల (వెబ్) పరికరాలు అనేవాటిని పాఠశాల విద్యా విధానంలో రూపొందించి, ఉపయోగించినట్లు ఆధారాలున్నాయా?
6. క్రింది విషయాలలో ఉపాధ్యాయులు, అభ్యాసకులు ICTని ఏ విధంగా ఉపయోగిస్తారు?
    (a) బోధన అభ్యసనాలకు మద్ధతుగా
    (b) పాఠాలను / అభ్యసనాల ప్రణాళిక తయారుచేయడానికి, స్వీయసామర్థ్యాలను అభివృద్ధి పరచుకోవడానికి.
7. తగిన నాణ్యత/వేగం ఉండి లభిస్తున్న మౌలిక సదుపాయాలు (లేబరేటరీ, పరికరాలు, పవర్ బ్యాకప్స్, అంతర్జాలం మొ//వి) వార్షిక విద్యాకార్యక్రమాలతో (అకడమిక్ కేలండర్‌తో) సమన్వయం పొందుతున్నాయా?
8. విభిన్న వర్గాలకు చెందిన అభ్యసనపరులకు/వాడకం దారులకు సంబంధించిన అవసరాలను ICT ల సమన్వయం అనేది ఎలా తీర్చగలుగుతుంది?

**VIII. పాఠశాల విద్యలో విద్యార్థుల అభ్యసనా ఫలితాలను మెరుగుపరచడానికి సాంఘికశాస్త్రం, విజ్ఞాన శాస్త్రం, గణితం, సాంకేతిక శాస్త్రాలను బోధించడానికి మార్గాలు, బోధనా విధానాలు, నూతన జ్ఞానం:**

**విజ్ఞానశాస్త్రం, గణితం:**

**కార్యక్షేత్రంలో స్పందించడానికి ప్రశ్నలు:**

1. ప్రస్తుతం విజ్ఞానశాస్త్రాన్ని సమగ్రపరిచే మార్గాన్ని 10వ తరగతిదాకా అలాగే ఉంచవచ్చా?

   సాంఘికశాస్త్ర విషయంలోనూ ఇలాంటి ప్రకటననే ఇవ్వవచ్చు............

2. తమ ఇష్టాలకు తగినట్లు అభ్యాసకులు తమకు కావలసిన విషయాలను/మార్గాలను ఎంచుకునే స్వేచ్ఛను ఏ తరగతి నుండి ఇవ్వవచ్చు?
3. విజ్ఞానశాస్త్రంలోనూ, గణితశాస్త్రంలోనూ సంప్రదాయిక లేబరీటరీ పనిని పరిచయం చేయడానికి ఏ తరగతి/స్థాయి అత్యంత ఉచితమైనది?
4. బోధనాభ్యసన ప్రక్రియకు సహాయకారిగా ఉండడానికి ICT లేదా ఇతర సాంకేతికతలను ఎంతవరకు ఉపయోగించవచ్చు?
5. పాఠశాలల్లో బోధన, అభ్యసనలను సమృద్ధి పరచడానికి నూతన దేశీయ పరిజ్ఞానాన్ని సమగ్ర పరచడంలో సమూహం (community) ఎలా పాలుపంచుకోగలదు?
6. శిశు కేంద్రిత అభ్యసనంలో ఏ విధమైన బోధన - అభ్యసన విధానం తోడ్పడుతుంది? ప్రశ్నలు లేవనెత్తటం, వాదులాడడంవంటివి విజ్ఞాన, గణిత, సాంఘిక శాస్త్రాల బోధన, అభ్యసనాలలో ఏ విధంగా తోడ్పడతాయి?
7. విజ్ఞాన, గణిత, సాంఘిక శాస్త్రాలలో ప్రస్తుత మదింపు/మూల్యాంకన విధానంతో మీరు సంతృప్తి పడుతున్నారా? కాకపోతే, మెరుగుపరచడానికి ఏమి చేయవచ్చు?

## సాంఘిక శాస్త్రం

**IX. పాఠశాల ప్రమాణాలు, పాఠశాల మదింపు, పాఠశాల యాజమాన్య వ్యవస్థలు.**

ఇది NUEPA కి సంబంధించినది.

**X. సమ్మిళిత విద్యను సాధ్యపరచడం: బాలికల, SC, ST ల అల్పసంఖ్యాక వర్గాల, ప్రత్యేక అవసరాలున్న పిల్లల విద్య**

1. తరగతి గదిలో విభిన్నతను గురించి, కొందరు పిల్లల ప్రత్యేక అవసరాల గురించి ఎదుర్కోవడానికి పాఠశాలలకు ఏ అదనపు సదుపాయాలను కలిగించాలి?
2. దౌర్జన్యం, పిల్లలను తిట్టడం, హింస, లైంగిక వేదింపులు, వస్తుపరమైన తిట్లు (Substance abuse) పిల్లలను ముఖ్యంగా, ఆడపిల్లలు, CWD (అంగవైకల్యం ఉన్న పిల్లలు), SC, ST, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన పిల్లల గురించి ఏ విధంగానైనా పేరు చేసి మాట్లాడడం – అనే అంశాల గురించిన భద్రతకు మీరు ఏ విధంగా హామీ ఇస్తారు?
3. బాలికలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు, SC, ST ; మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలువంటి విభిన్న వర్గాలకు చెందిన పిల్లలకు తరగతి బోధన మెరుగ్గా ఉండడానికి మీరు ఏమి సూచిస్తారు?
4. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు, (CWSN) బాలికలు, SC, ST లకు, మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లల అవసరాలను గురించి మాట్లాడే విద్యా ప్రణాళికను అనుసరించడానికి మీ సూచనలేమిటి?
5. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు, (CWSN) బాలికలు, SC, ST అల్పసంఖ్యాక వర్గాల పిల్లల నమోదు మెరుగుపరచడానికి, నిలుపుకోవడానికి (retention), ఏ విధమైన ఆచరణలు చేపట్టబడ్డాయి?
6. పాఠశాలలో ఉపాధ్యాయినులు, అంగవైకల్యంతో ఉన్న ఉపాధ్యాయులు, SC, ST , అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఏమిటి? వారి సవాళ్లను గురించి చర్చించడానికి సూచనల నివ్వండి.
7. SC, ST మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలు అంగవైకల్యం ఉన్నవారు (CWD), బాలికలు పట్ల గుణాత్మక (పాజిటివ్) దృక్పథం ఉండే విధంగా ఉపాధ్యాయులను, ఇతర నిర్వాహకులను ప్రోత్సహించడం ఎలా?
8. విద్యకు సంబంధించిన పథకాలను మరింత బాగా అమలుపరచడానికి వివిధ మంత్రాంగాలు/శాఖలు (ఉదా॥ఆరోగ్యం, సంక్షేమం, కౌశల అభివృద్ధి, MHRD, MSJE, MMA, MTA మొ॥వి)తో ప్రభావాత్మకమైన సంబంధాలను నిర్మించుకోవడానికి ఏ విధమైన చర్యలు అవసరం?
9. విభిన్న అభ్యాసకుల అవసరాలను తీర్చడానికి వివిధ శాఖలు అందించిన సేవలు ఏ విధంగా ఆనుషంగికంగా ఉన్నాయి?
10. ప్రత్యేక అవసరాలున్న పిల్లల, బాలికల, SC, ST అల్పసంఖ్యాక వర్గాల పిల్లల పట్ల, విద్య పట్ల దృక్పథంలో మార్పును తీసుకురావడానికి సమాజం (కుటుంబం, సమూహం, పాఠశాల) ఏ విధమైన పాత్ర పోషిస్తుంది?

11. సమ్మిళిత విద్య (Inclusive Education) ను ఆచరించడానికి ఉపాధ్యాయ శిక్షణను బలోపేతం చేయడానికి మీ సూచనలేమి?
12. పాఠశాలల్లో అంతర్జాలం, వనరుల గది (Resource room), గ్రంథాలయం మొ॥న సదుపాయాలు ఉన్నాయా?
13. ప్రత్యేక అవసరాలున్న పిల్లలు (CWSN), బాలికలు, SC, ST అల్ప సంఖ్యాక వర్గాల పిల్లలు-వీరికి సంబంధించిన సమస్యలను, విషయాలను, బోధన, అభ్యసన వనరులలో అమలు పరచడం గురించి మీ సూచన లేవి?
14. నిర్లక్ష్యానికీ, వెలివేతకూ గురై వేదనపడుతున్న గిరిజన, కుల వర్గాల నివాసాలు, భౌగోళిక ప్రాంతాలను గుర్తించడానికి ప్రయత్నం చేయబడిందా?
15. కోర్ సబ్జెక్ట్ అంశాలతో అధిక విద్యాప్రణాళిక (plus curriculum) ను సమగ్రపరచడం గురించి మీ అభిప్రాయాన్ని తెల్పండి. (అధిక విద్యాప్రణాళిక అంటే – రోజువారీ జీవన కౌశలాలకు సంబంధించిన విద్యావిషయిక కార్యకలాపాలు, సమాచార అభివ్యక్తి కౌశలాలు, (బ్రెయిలీ లిపిని చదవడం, వ్రాయడం, చలనానికి, చాలనానికి సంబంధించిన కార్యకలాపాలు మొ॥వి)
16. హెచ్చు స్థాయిలో మద్ధతు అవసరమైన పిల్లలకు గృహాధారిత విద్య గురించి మీ అభిప్రాయమేమిటి?

**XI. భాషను ప్రోత్సహించడం:**

**విభిన్నత ఉన్న గుంపులో చర్చించడానికి ప్రశ్నావళి:**

1. పిల్లలందరికీ ప్రాథమిక విద్య వారి మాతృభాషలోనే ఉండాలని మన రాజ్యాంగం పేర్కొంది. అయితే, పిల్లలకు వారి మాతృభాషలో విద్యనందివ్వడానికి మనం ఇంకా అశక్తులుగానే ఉన్నాం. ఎందుకు? పిల్లలందరికీ వారి మాతృభాషలో విద్యనందివ్వడానికి హామీ ఇచ్చేలా మనం ఏ చర్యలను తీసుకోవాలి?
2. భారతదేశం బహు భాషలతో, బహు సంస్కృతులతో కూడిన దేశం. 1970ల నాటి లెక్కల ప్రకారం – అల్ప , అల్పసంఖ్యాకుల, గిరిజనుల భాషలతో కలిపి భారతదేశంలో 1652 భాషలున్నాయి. వీటిలో చాలా భాషలకు పాఠశాల విద్యలో చోటునివ్వనందువల్ల అనేక భాషలు నశిస్తున్నాయి. దీనికి తోడుగా మన సంపన్నమైన సంస్కృతి, జ్ఞాన సంప్రదాయాలు కూడా క్షీణిస్తున్నాయి.
   ఈ భాషలను పాఠశాలల్లో బహు భాషా బోధనాభ్యసనల ద్వారా సంరక్షించడానికి హామీ ఇవ్వడం ఎలా?

3. భారతదేశంలోని భాషాపరిస్థితికి సంబంధించి అవకాశాలనూ, సవాళ్లనూ గురించి మాట్లాడడానికి త్రిభాషా సూత్రం అనేది ఒక ప్రయత్నం. అయితే, ఇప్పటికీ కూడా ఇది నిజమైన స్ఫూర్తితో అమలుపరచడం లేదు. దీనిని సంపూర్ణంగా అమలుపరచడానికి ఏ చర్యలు తీసుకోవాలి?

4. ప్రాచీన భాషలైన లాటిన్, అరబ్బీ, పర్షియా, తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడంవంటివి వాటి వ్యాకరణ నిర్మాణంలోనూ, రసాత్మకతలోనూ సంపన్నమైనవి. ఎన్నో భాషలు వాటి నుంచి పదాలను ఆదానాలుగా స్వీకరించాయి. ఇవి మన జీవితాలను వెలిగింపచేస్తాయి.

   భాషా విద్య ద్వారా ప్రాచీన భాషలను అభివృద్ధి పరచడానికి ఏ చర్యలను చేపట్టవచ్చు? సూచించండి.

5. భాషా విద్య అనేది కేవలం భాషాతరగతి గదికి మాత్రం పరిమితమైనది కాదు. ఒక విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం, గణితశాస్త్రం తరగతులు వాస్తవానికి భాషా తరగతులే.

   ఇతర విషయాలను అభ్యసించడానికి భాష తోడ్పడేలా భాషా బోధనద్వారా ఏ చర్యలను చేపట్టువచ్చు? సూచనల నివ్వండి.

6. భాషా విద్యలో మరింత ఉద్యోగ అవకాశాలు పెరిగేలాగా ఎలాంటి మార్పులను తీసుకురావచ్చు?

7. ఒక తరగతిగదిలో విభిన్న మాతృభాషలున్న పిల్లలున్నారు.

   శ్రేష్టమైన భాషా విద్యను అందించడానికి ఉపాధ్యాయుల వృత్తిగతమైన అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏ చర్యలను చేపట్టాలి?

8. తరగతి స్థాయిలో విదేశీ భాషల అధ్యయనం గురించి పరిచయం చేయవచ్చని జాతీయ పాఠ్యాంశ చట్రం – 2005 (NCF 2005) పేర్కొంది.

   మీ సూచనలను ఇవ్వండి.

9. బహుభాషలున్న భారతదేశంలో ఇంగ్లీషు ఒక ప్రపంచభాషగా ఉంది.

   పిల్లలకు ఇంగ్లీషును ఏ స్థాయినుంచి బోధించడం మొదలుపెట్టవచ్చు? మీ అభిప్రాయాలను, సూచనలను ఇవ్వండి.

## XII. సమగ్ర విద్య – నీతిశాస్త్రాలు, దైహిక విద్య, కళలు, చేతిపనులు, జీవనకౌశలాలు.

### నీతిశాస్త్రాలు

**ప్రశ్నలు:**

1. సామాజిక నైతిక విలువల అభివృద్ధి దృష్ట్యా పాఠశాల పిల్లలలో నైతికతను పెంపొందించడం ఎలా?
2. మీ రాష్ట్రంలో శాంతి/విలువల విద్య గురించి ఏవైనా కార్యక్రమాలు/పథకాలు ఉన్నాయా? అయితే, శాంతి/విలువల విద్య ఎలా నిర్వహిస్తున్నారు?
3. విద్యార్థులలో విలువలను పెంపొందించడానికి తలిదండ్రులు/సమూహాలు / మీడియా/మొదలైనవి చురుకుగా పాల్గొనడానికి రాష్ట్రాలు ఏ విధంగా హామీ ఇస్తాయో వివరించండి.
4. విలువల ఆధారంగా ఉన్న పాఠశాల నైతికత/పరిసరాలకు హామీ ఇవ్వడానికి ఏ ప్రయత్నాలు చేయబడ్డాయి?
5. విద్యార్థులలో ఈ విలువలను పెంపొందించడానికి మీరు ఏ ప్రణాళికలను సూచిస్తారు?
6. శాంతి/విలువల విద్య కోసం రాష్ట్రస్థాయిలో తయారైన/ఉపయోగిస్తున్న విషయ సామగ్రి ఏమిటి?

## దైహిక విద్య

### స్పందనల కోసం ప్రశ్నలు

1. పాఠశాల విద్యలో 'ఆరోగ్య దైహిక విద్య' అనే పరిభాషలో – ప్రస్తుతం ఆరోగ్యం, దైహిక విద్య, ఆటలు, యోగా విషయాలు ఒక సమగ్ర పద్ధతిలో ఉన్నాయి.

   ఈ పరిభాష ఇలాగే కొనసాగాలా? కాకపోతే, ఎందుకు? తగిన పరిభాషను సూచించండి.
2. ఒకటి నుంచి పదవ తరగతి దాకా ఆరోగ్య దైహిక విద్యను తప్పనిసరి విషయంగా అమలు పరుస్తున్నట్లు అధిక భాగం రాష్ట్రాలు పేర్కొంటున్నాయి. అయితే, ఆచరణలో ఇది జరగడం లేదని పరిశోధనలు చెపుతున్నాయి. శక్తివంతంగా దీనిని ఉపయోగించడానికి మీ సూచనలను ఇవ్వండి.
3. ఆరోగ్య దైహిక విద్యను, యోగాను అనుసంధానించే భిన్న పాఠ్యాంశాల సమైక్యతను NCF-2005 సూచించింది.

   దీనిని పాఠశాలలకు అనువర్తించే విధంగా ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలకు, పాఠ్యాంశ సామగ్రి రూపకల్పనకు ఏ చర్యలను తీసుకోవచ్చు?
4. పాఠశాల విద్య ద్వారా ఆరోగ్యం, వ్యాయామం, జీవన కౌశలాలు, కళలు, సౌందర్యశాస్త్రం, నీతిశాస్త్రం వంటి వాటి ద్వారా అభ్యసనానికి, వికాసానికీ మనం ఏ విధంగా హామీ ఇవ్వగలం?
5. ఆరోగ్యం, దైహికవిద్య, నీతిశాస్త్రాలు, కళలు, జీవనకౌశలాలు వంటి అంశాల గురించి పిల్లలకు విద్యబోధిస్తున్నపుడు లింగ మరియు ప్రత్యేక అవసరాలున్న పిల్లల (CWSN) కు సంబంధించిన

భేదభావాలను చూపి వేరు చేయడాన్ని మనం గమనిస్తూ ఉంటాం. ఏ విధమైన భేదభావాలు లేకుండా అందరికీ ఈ అంశాలన్నీ ఉండే విధంగా సమగ్ర విద్యను కలిగించడానికి సూచనల నివ్వండి.

6. అతివేగంగా మారిపోతున్న పరిస్థితులలో కౌమార పునరుత్పత్తి, లైంగిక ఆరోగ్యం (ARSH) వంటి క్లిష్ట విషయాలకు సంబంధించిన అంశాలను గురించి – ఆరోగ్య దైహిక విద్య ఎంతవరకూ చెప్పగలదు?

## కళలు, చేతిపనులు

**1. పాఠశాలలో కళావిద్య ఎందుకు అవసరం?**

(విద్యలో ప్రతి పిల్లల జ్ఞానాత్మక మానసిక ప్రేరక వికాసం గురించి కళలు [సంగీతం, నృత్యం, రంగస్థలం, చిత్రలేఖనం, వర్ణలేఖనం, శిల్పం, ఫోటోగ్రఫీ, రకరకాల విన్యాసాలు, వారసత్వంగా వచ్చిన చేతివృత్తులు మొ॥వి] లో తక్కిన ఇతర విషయాలలాగా తప్పనిసరిగా ఉండాలి.

విద్యలో ప్రతిపిల్లల జ్ఞానాత్మక, మనోప్రేరక వికాసం కోసం తక్కిన విషయాలెంత అవసరమో (సంగీతం, నృత్యం, రంగస్థలం, చిత్రలేఖనం, వర్ణచిత్రణం, శిల్పం, ఛాయాచిత్రగ్రహణం రకరకాల విన్యాసాలు, వారసత్వ హస్తకళలు మొ॥వి కూడా అంత అవసరమైనవి. పాఠశాలలో చదువుతున్న కాలంలో కళానుభవం పిల్లలలో కొత్త అన్వేషణలకూ, సృజనాత్మకతకూ దారులు తీస్తుంది. దేశానికి ఉపయుక్తమయ్యే పౌరులుగా వారిని తీర్చడానికి ఎన్నో మార్గాలను ఇది సూచిస్తుంది. గౌరవం, సహానుభూతి, నిష్కపట హృదయం, కరుణ వీటితోపాటు ఆత్మ గౌరవాన్నీ, ఆత్మ విశ్వాసాన్నీ పెంపొందించుకోవడం వంటి గుణాలతో కూడిన బహుదృక్కోణాలకు విలువకట్టి మెచ్చుకోవడానికి కళ విద్యార్థులను దక్షులుగా చేస్తుంది. వివిధ కళారూపాలను, కళా చరిత్రను గురించి తెలుసుకోవడం వల్ల భారతదేశ సాంస్కృతిక, వారసత్వ భిన్నత్వాన్ని గుర్తించి వాటిలో ప్రపంచాన్ని గుర్తించి విలువ కట్టేలా ప్రోత్సహిస్తుంది.

**ప్రశ్న 2. కళలు, చేతివృత్తులకు సంబంధించి విస్తారమైన వనరులకు భారతదేశం ప్రసిద్ధి పొందింది. పాఠశాలల్లో కళావిద్యకు సంబంధించి అది ఏ పాత్ర వహిస్తుందని మీరు భావిస్తున్నారు?**

సమాజమనేది ప్రజలు, సమూహం, సంస్థలు మొదలైన వాటితో ఉంటుంది. సమాజంలో ఉన్న ప్రజలు వివిధ ప్రక్రియలకు చెందినవారుగా – గాయకులు, కుండలు చేసుకునేవారు, నటులు, హస్తకళల వారు మొ ॥ విధాలుగా ఉండవచ్చు. వారు స్థానికంగా ఏర్పడి ఉంటారు. వారిని కలవడానికి వీలుంటుంది కూడా.

విద్యా వ్యవస్థ అలాంటి వారి ప్రతిభను గుర్తించనట్లుగా కనిపిస్తుంది. సాధారణంగా అలాంటి ప్రజలు పాఠశాల విద్యార్థుల తలిదండ్రులై ఉంటారు.

విద్యా సుముఖత ఉన్న ఇలాటి ప్రతిభావంతులైనవారు పాఠశాల విద్యకు విశిష్టతను చేకూరుస్తారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖ క్రింద పనిచేస్తున్న వివిధ సాంస్కృతిక (ప్రభుత్వ, ప్రభుత్వేతర) సంఘాలు (భారతీయ పురావస్తు సర్వేశాఖ, ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్, సంగీత నాటక అకాడమీ, ప్రాంతీయ సాంస్కృతిక సంస్థలు, నేషనల్ మ్యూజియం, సాహిత్య కళాపరిషత్తు, జాతీయ బాలభవన్, ప్రసార భారతి, గంధర్వ మహా విద్యాలయ, దర్పణ్, స్పిక్ మాకే, ఉమంగ్, నంది కార్ మొ//వి) అనియత (nonformal) రంగంలో చురుకుగా ఉన్నాయి. పాఠశాల పిల్లలకు, ఉపాధ్యాయులకు కొన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి కూడా. ఈ సంస్థలు పాఠశాలలతో సంయుక్తంగా సమూహం పాల్గొనడానికి హామీ ఇస్తే అది అపారమైన విలువ అవుతుంది.

**ప్రశ్న 3. విద్యార్థి ఒక సమగ్రమైన సంపూర్ణ మూర్తిమత్వంతో పెంపొంది వికసించడానికి సాహిత్యం, సంగీతం, కళలు అన్నీ అవసరం.**

**రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పిన ఈ ఉల్లేఖనం పాఠశాల విద్యకు ఇప్పటికీ ఉచితంగానే ఉందా?**

**ప్రశ్న 4. పిల్లల కళాత్మక, సృజనాత్మక ప్రతిభను పోషించడం దానికదే ఒక కళ.**

**వివిధరకాలైన కళారూపాలలో ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం జరపడం అలాంటి ఉపాధ్యాయులను రూపొందించడంలో తోడ్పడుతుందా?**

(ఉన్నత విద్య కౌశలాభివృద్ధి మీద ఆధారపడినందువల్ల కళా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వడం అవసరం. చదువును పూర్తి చేసి తగిన డిగ్రీ పొందాక వ్యక్తులు ఉపాధ్యాయులు అయినపుడు, విద్యలోని వివిధ స్థాయిలలో పిల్లల అవసరాలను అర్థం చేసుకోలేక పోతారు. కాబట్టి ఆ యా కళలలోని నిర్దిష్ట అంశాల గురించి D.E.I. Ed., B.Ed., M.Ed., లాంటి కోర్సులు అవసరం.

**ప్రశ్న 5. ప్రతి శిశువుకు నేర్చుకోవడంలోనూ, ఎదుగుదలలోనూ కళలు తోడ్పడతాయని మనలో చాలా మందికి తెలుసు. అయినప్పటికీ, కళలను ఒక జీవనవృత్తిగా మలచుకొనేటందుకు పిల్లలను అనుమతించడానికి మనం వెనకాడతాం. ఎందుకు?**

**జీవన కౌశలాలు**

**కార్యక్షేత్రంలో ప్రశ్నలు/సంబంధిత అంశాల గురించి ప్రతిస్పందనలు**

1. జీవన కౌశలాలు అనే మాటకు అర్థం ఏమిటి? పిల్లలకు వారి జీవితంలో ప్రతి అడుగులోనూ ఇవి ఎలా ముఖ్యమైనవి?
2. మీ ఉద్దేశంలో వాస్తవ జీవన పరిస్థితులలో శక్తివంతంగా ప్రతిస్పందించడానికి పిల్లలు పెంపొందించుకోవలసిన కొన్ని ముఖ్యమైన జీవన కౌశలాలు ఏవి?
3. జీవనకౌశలాన్ని ఒక సాధారణ సంగతిగా అర్థం చేసుకోవడం ఎలా? అలాగే, సందర్భోచితంగా దానిని అన్వయించడాన్నీ ఎలా పెంపొందించుకోవాలి?
4. అన్ని పాఠ్యాంశ విషయాలతో సమైక్యపరుస్తూ పాఠశాల విద్య ద్వారా పిల్లలలో జీవన కౌశలాలను పెంపొందించడం ఎలా?
5. పాఠశాల పిల్లలలో జీవన కౌశలాలను పెంపొందించడానికి తలిదండ్రులు, సమూహ నాయకులు ఏ విధమైన తోడ్పాటు నందించగలరు?
6. జీవన కౌశల విద్య అనేది ప్రతి శిశువుకూ వారి మూర్తి మత్వానికి సంబంధించిన ముఖ్యాంశంగా అవసరమైనదని మనకు తెలుసు. పిల్లలలో జీవనకౌశలాభివృద్ధికి ఉపాధ్యాయులు ముఖ్య భూమికను పోషిస్తారు. అయితే, ఈ విషయంలో ఉపాధ్యాయులకు కూడా శిక్షణ అవసరం.
   తమ విద్యార్థులకు జీవన కౌశలాన్ని కల్పించగల దక్షతలను ఉపాధ్యాయులలో పెంపొందించే విధంగా ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాలను బలోపేతం చేయడం ఎలా?

**XIII. పిల్లల ఆరోగ్యం పై దృష్టి కేంద్రీకరించడం**

**కార్యక్షేత్రంలో ప్రతిస్పందనకు ప్రశ్నలు:**

1. విద్యలో పిల్లల ఆరోగ్యం ముఖ్యమైనదిగా ఎందుకు భావించబడింది?
2. పాఠశాల విద్యా నేత్రం ద్వారా పిల్లల ప్రతి ఆరోగ్య అంశాలనూ గురించి మాట్లాడ్డం, ప్రతి తల్లికీ ఆ స్పృహను కలిగించడం ఎలా?
3. పిల్లల సర్వాంగీణ ఆరోగ్యానికి హామీ ఇచ్చే విధంగా విద్య/పాఠశాల ఏ చర్యలను తీసుకోవాలి?
4. పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల గురించి అర్థం చేసుకునే జ్ఞానంతో, కౌశలంతో ఉపాధ్యాయులు శక్తివంతులు కావడం ఎలా?

5. ప్రతి పాఠశాలలోనూ కౌన్సిలరు (సలహా, సహాయాలనిచ్చే వ్యక్తి) ఉండాలా?

6. ఉపాధ్యాయులు కూడా ఉపాధ్యాయ కౌన్సిలర్లుగా శిక్షణ పొందాలా?

7. ఆరోగ్యంపై దృష్టి కేంద్రీకరణ అనేది కేవలం శరీరం మీదనే కాదనీ, మానసిక, భావాత్మక, సామాజిక ఆరోగ్యాల గురించి కూడా ఉండాలనీ మీరు భావిస్తున్నారా?

8. పిల్లలలో సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించడానికి సమూహమూ, కుటుంబమూ, కూడా కలిసి పనిచేసేటట్లు విద్యావిధానం ఏం చేయగలదు?

9. సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సంప్రదాయిక జ్ఞానాన్నీ, ఆచరణలనూ ప్రోత్సహించాలా? ఆరోగ్యానికి సంబంధించి, సంప్రదాయిక జ్ఞానం పాఠశాల పాఠ్యక్రమంలో చేర్చాలా?

10. పిల్లల ఆరోగ్య సమస్యలను గురించి ప్రస్తుత ఆచరణలు ఎంతవరకూ చర్చిస్తున్నాయి?

11. విద్యా ప్రణాళిక స్థాయిలోనూ, ఆచరణలోనూ పిల్లల సంపూర్ణ ఆరోగ్యాన్ని మదింపు చేయడానికి పాఠశాల ఏమి చేయాలి?

12. సంపూర్ణంగా ఆరోగ్యాన్ని సాధించడానికి ఆరోగ్య-విద్యారంగాల మధ్య సమన్వయాన్ని సాధించటం ఎలా?